

Dharmarao Baba Atram
NCP National Secretary



Shri Sharad Pawar
NCP President



Shri Samala Ravinder
NCP State President, Telangana

VOTE FOR
# CLOCK

# NATIONALIST CONGRESS PARTY

## Telangana State

## MANIFESTO - 2018

N.C.P

# జాతీయవాది కాంగ్రెస్ పార్టీ

## ప్రజా మేనిఫెస్టో - 2018

## గడియారం గుర్తుకే మన ఓటు

# నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ

## తెలంగాణ రాష్ట్ర శాఖ

## ప్రజా మెనిఫెస్టో - 2018



శ్రీశరద్ పవార్

జాతీయ అధ్యక్షులు

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం వందలాది మంది ప్రాణత్యాగాలు వెలకట్టలేనివి, మరువ కూడనివి. ఈ రాష్ట్ర ఆవిర్భావంతో, గతంలో కొందరి ప్రయోజనాలకే పరిమితమైన ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రైవేటు రంగ ఉద్యోగాలు అందరికీ చెంది, ప్రభుత్వ పాలనలో పారదర్శకత, జవాబుదారీ తనము పూర్తి స్థాయిలో పెరిగి, సామాజిక న్యాయానికి పెద్ద పీట వేస్తుందని ఆశించాము. దీనితో దారిద్రరేఖకు దిగువున వున్న వర్గాలకు, మధ్యతరగతి వర్గాలకు దశాబ్దాలుగా వాళ్ళు కోల్పోయిన ప్రగతి ఫలాలు తిరిగి పొందే అవకాశం లభిస్తుందని అభిలషించినాము. అందుకే, సామాజిక న్యాయం, చట్టబద్ద పాలనకు మొదటి ప్రాధాన్యతను ఇచ్చే ఏకైక జాతీయ పార్టీ అయిన నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి మద్దతు పలకడంలో ముందు నిలిచింది. అయితే ఇందుకు పూర్తి భిన్నంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవహారాలు కొనసాగుతుండడంతో అసలు ఈ రాష్ట్రం ఏర్పడింది మూడున్నర కోట్ల తెలంగాణ వాసులకోసమా? లేక పిడికెడు మంది వ్యక్తుల కోసమా అనే అనుమానం వస్తుంది. అట్టడుగు వర్గాలకు కేవలం నిట్టూర్పులనే మిగిల్చిన ఈ నాలుగున్నర ఏండ్ల తెలంగాణ రాష్ట్ర సమితి పాలనను విశ్లేషించిన మేధావి వర్గం, ఈ రకమైన పాలన కొనసాగే కంటే అసలు ఈ రాష్ట్రమే ఏర్పడకుండా వుంటే బాగుండేదని వాపోతున్నారు. అయితే, రాష్ట్ర ఏర్పాటు ఉద్దేశ్యం మహోన్నతమైనది కాబట్టి ఆ సదుద్దేశ్యాలు నెరవేరటానికి రాష్ట్ర పాలనా పగ్గాలు మారటం అత్యంత ముఖ్యమైన అవసరంగా ఈనాటి తెలంగాణ సమాజం నిర్ణయించింది. మరి మార్పుని అనివార్యంగా అమలు చేసే క్రమంలో నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ, మన దేశ రాజకీయాలలో తమదంటూ ఒక ప్రత్యేక ముద్ర కలిగిన నేపథ్యంలో, ఇతర అన్ని రాజకీయ పార్టీలకు అతీతంగా ఒక సామాజిక స్పృహ కలిగి రాజ్యాంగం నిర్దేశించిన సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాలను తెలంగాణ రాష్ట్రంలో నెలకొల్పే ఆశయంతో, ఈ డిసెంబరు 7వ జరుగబోయే ఎన్నికల ద్వారా ప్రభుత్వ స్థాపన కోసం కృషిచేస్తుంది. ఇందుకోసం రూపొందించినదే ఈ ప్రజా మనిఫెస్టో. ఆచరణ సాధ్యం అయ్యే హామీలనే ఈ క్రింద పొందు పరచడమైనది.

SAMALA RAVENDAR
STATE PRESIDENT
NATIONALIST CONGRESS PARTY
TELANGANA STATE
Mob. No: 8309631253

NATIONALIST CONGRESS PARTY
STATE PRESIDENT TELANGANA
TELANGANA

1. పాఠశాల విద్య, ఉన్నత విద్య - పూర్తిగా ఉచితం:

పాఠశాల విద్య మాతృ భాషలోనే అత్యంత ఉన్నత ప్రమాణాలు కలిగి వుండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఇంగ్లీషు, హిందీ భాషలో ప్రతీ విద్యార్థి ప్రావీణ్యం సాధించేలా ప్రణాళికలు అమలు చేయడం జరుగుతుంది. దీని కోసం విద్యా హక్కు చట్టాన్ని అవసరమైతే ఎలాంటి మార్పులైనా తేవడం జరుగుతుంది. అన్ని వర్గాల పిల్లలు కేవలం ప్రభుత్వ పాఠశాలలోనే చదివే విధంగా చట్ట సవరణలు చేస్తాం. ప్రభుత్వ పాఠశాలల పనితీరు కార్పొరేటు పాఠశాలల కంటే మెరుగ్గా ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

పదవ తరగతి తర్వాత పారిశ్రామిక, వాణిజ్య రంగాలు డిమాండు చేస్తున్న సాంకేతిక నైపుణ్యము కలిగివుండేలాగ ఉన్నత విద్యను తీర్చిదిద్దడం జరుగుతుంది. నాణ్యతలో నియంత్రణ లేకుండా అనాలోచితంగా సాగే బి.టెక్. వంటి కోర్సులపై ప్రభుత్వ నియంత్రణ వుండేలా, విద్య అర్థవంతంగా సాగేలా చర్యలు తీసుకొంటాము. ఫీజు రీఎంబర్సుమెంటు స్కీమును మరింత పటిష్ఠంగా అమలు చేస్తాము.

2. వైద్యం - అన్ని చికిత్సలూ ఉచితం:

సంవత్సరానికి ఆరు లక్షలకు మించని ఆదాయం కల్గిన కుటుంబాలన్నింటికీ అన్నిరకాల చికిత్సలు ఉచితంగా అందజేస్తాం. దీని కోసం గ్రామీణ స్థాయిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను పూర్తి స్థాయిలో ఆధునీకరిస్తాము. గ్రామీణ ప్రాంతాలలో పని చేసే డాక్టర్లు, ఇతర వైద్య సిబ్బందికి **50%** అధిక జీతాలు ఇస్తాము. రోగుల పట్ల నిర్లక్ష్యం చూపే ఉద్యోగులపై క్రిమినల్ కేసులు పెట్టడం జరుగుతుంది.

ప్రతి జిల్లా కేంద్రంలో సూపర్ స్పెషాలిటీ దవాఖానాలు, ప్రతి మండల కేంద్రంలో 60 పడకల ఆసుపత్రులు పూర్తి స్థాయి హంగులతో ఏర్పాటు.

ప్రభుత్వ ఉద్యోగులందరికీ ఖర్చు పరిమితి లేని హెల్తు కార్డులు. 104, 108 సేవలు ప్రతి గ్రామానికి చేరేలా చర్యలు.

3. ప్రభుత్వ ఉద్యోగులు:

రాష్ట్ర ప్రభుత్వోగులకు ప్రతీ ఆరు నెలలకు రావలసిన కరువు భత్యం, కేంద్ర ప్రభుత్వఉద్యోగులకు ప్రకటించిన మూడు రోజులలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకూ ఆటోమెటిక్‌గా విడుదల చేయడం జరుగుతుంది. మా ప్రభుత్వం ఏర్పడిన 30 రోజులలో పే రివిజన్ కమిషన్ రిపోర్టు తీసుకొని అమలు చేయడం జరుగుతుంది. రిటైర్ అయ్యే ఉద్యోగులకు రిటైర్మెంటు కంటే ఒక రోజు ముందే అన్ని బెనిఫిట్స్ చెల్లించేలా చర్యలు, ప్రభుత్వ విధులను నిర్లక్ష్యం చేసే ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకుంటాము.

4. శాంతి భద్రతలు: రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడడానికి అవసరమైన చర్యలు తీసుకుంటాం. నేరాలను అరికడతాం. చట్టాలు పదునుతో పని చేసేలా, కేసుల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం.

* అక్రమ నిర్బంధాలు, పోలీస్ స్టేషన్‌లలో చిత్రహింసలు, ఎన్‌కౌంటర్లు లేని రాష్ట్రంగా, ప్రజా స్వామిక హక్కులను పరిరక్షించే రాష్ట్రంగా తెలంగాణను నిలబెడతాము. మాదకద్రవ్యాల వినియోగము పూర్తిగా అరికడతాము.

* ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం చేసే వారిని కఠినంగా శిక్షిస్తాం. ఆ భూములను స్వాధీన పరచుకుంటాం. ఎన్నికల్లో అక్రమాలు లేకుండా ఉండే వ్యవస్థని ఏర్పాటు చేస్తాం.

5. మహిళా సాధికారత:

మహిళల పట్ల వివక్షను నిర్మూలించే చట్టాలు అమలుపై గట్టి చర్యలు తీసుకొంటాం. మహిళా కార్మికుల కోసం ప్రత్యేక ఆరోగ్య భీమా సౌకర్యం, ఇతర సంక్షేమ పథకాలను అమలుచేస్తాం. ప్రైవేటు రంగంలో ప్రసూతి సెలవులను రెట్టింపు చేస్తూ చట్ట సవరణలు చేస్తాం. పిల్లలకు, మహిళలకు రక్షణ కల్పించే చట్టాలను ఖచ్చితంగా అమలు పరుస్తాం. మహిళల కృషికి అండగా నిలుస్తూ స్వయం ఉపాధి పథకాలను రూపొందిస్తాము. చట్ట సభలలోను, ఉద్యోగ నియామకాలలోనూ మహిళలకు 50% రిజర్వేషన్‌ను అమలు చేస్తాము. మహిళా సంఘాలు, డ్వాక్రా గ్రూపుల వస్తువుల విక్రయానికి తగు ఏర్పాట్లే చేస్తాము. పేద ఆడపిల్లల వివాహానికి రూ.2 లక్షల ఆర్థిక సాయం కల్పిస్తాం.

ఒంటరి మహిళలకు ఇప్పుడున్న పింఛన్ రెట్టింపు చేస్తాము. మహిళలు, బాలికలపై అత్యాచారాలు చేసేవారిని, వేధింపులకు గురిచేసే వారిని 60 రోజులలోనే శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటాం. బాలికల గురుకుల పాఠశాలలు విరివిరిగా ఏర్పాటు చేస్తాము.

6. షెడ్యూల్డు కులాల కోసం:

* విద్యార్థుల ఉన్నత విద్యకు, విదేశీవిద్యకు అవసరమైన సహకారాన్ని ఉచితంగా అందిస్తాం. ప్రభుత్వ స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేసి జాతీయ, రాష్ట్ర ఉద్యోగ పోటీ పరీక్షలకు అవసరమయ్యే శిక్షణను సమర్థవంతంగా అందిస్తాం.

* ఎస్సీ వర్గీకరణ చేసి, అందరికీ సమ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటాము.

* యువతీ యువకులకు ఉద్యోగ, ఉపాధి కల్పనకు పెద్ద పీటవేస్తాం.

* ఔత్సాహిక యువకులను పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేందుకు పారిశ్రామిక వేత్తలకు సబ్సిడీలపై యంత్రాలను, ముడిసరుకును అందించి ప్రోత్సహిస్తాం.

* ఎస్.సి. సహకార సంఘాలను ఏర్పాటు చేసి కాంట్రాక్టు పనులను అప్పగిస్తాం.

7. షెడ్యూల్డు జాతుల కోసం:

* ఆదివాసీలు సాగుచేసుకుంటున్న భూములపై యాజమాన్య హక్కులు మంజూరు చేస్తాం.

* ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసుల సహకార సంఘాల ద్వారా చిన్న, మధ్య తరగతి పరిశ్రమలు, కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేస్తాం.

* ఎస్టీలలో వర్గీకరణ చేసి అందరికీ సమన్యాయం దొరికేటట్లు చర్యలు తీసుకుంటాము.

* ఆదివాసీల సంస్కృతిని, సాంప్రదాయాలను కాపాడేందుకు చట్టపరమైన చర్యలు తీసుకొంటాము.

NATIONALIST CONGRESS PARTY STATE PRESIDENT TELANGANA

*    1/70 చట్టాన్ని ఖచ్చితంగా అమలు చేస్తాం.

*    షెడ్యూల్డ్ తెగలకు జనాభా ప్రాతిపదికపై రిజర్వేషన్లు పెంచి గోండు, కోలామ్ మొదలైన తెగల వర్గీకరణ చేసి అందరికీ ప్రభుత్వ ఉద్యోగాలు, కాంట్రాక్టు పనులు లభించేలా చేసి ఆర్థిక అసమానతల్ని తొలగించేటట్లు చట్టాలలో మార్పులు చేస్తాము.

*    ప్రభుత్వ స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేసి ప్రవేశ, పోటీ పరీక్షలకు పూర్తి స్థాయి శిక్షణ ఏర్పాటు చేస్తాము.

*    ఉన్నత, విదేశీ విద్యలకు పూర్తి ప్రభుత్వ సహాయాన్ని సహకారాన్ని ఏర్పాటు చేస్తాము.

8.    <u>వెనుకబడిన కులాల కోసం:</u>

*    బి.సి.లకు చట్ట సభలలో 50% రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టం చేస్తాము.

*    బి.సి. సబ్‌ప్లాన్‌ను ఖచ్చితంగా అమలు చేస్తాం.

కులవృత్తులు, చేతివృత్తుల ఆర్థిక స్థితి మెరుగుదలకై నామమాత్రపు వడ్డీతో రుణాన్ని అందించి, వృత్తి నైపుణ్యాన్ని వృత్తి నిర్వహణకు అవసరమయ్యే పనిముట్ల కొనుగోలుకు నామమాత్రపు కనీస వడ్డీతో రుణాలను అందిస్తాం. చేతి వృత్తులవారి ఉత్పత్తులను, తయారైన వస్తువులను తగిన ధరకు ప్రభుత్వమే కొనుగోలు చేసే స్కీములను ప్రవేశ పెడుతాం. నిరుపేదలైన వృద్ధులందరికీ శాశ్వత ప్రాతిపదికని ఫింఛన్ సదుపాయాన్ని కల్పిస్తాం. చేనేత ఉత్పత్తులను మొత్తం ప్రభుత్వమే కొనుగోలు చేసి అమ్మకపు బాధ్యతను స్వీకరిస్తుంది.

9.    <u>రైతులకోసం:</u>

*    **రైతు రుణాల మాఫీ, కౌలురైతుల ఆకాంక్షకు గౌరవప్రద స్థానం. అన్ని పంటలకు బీమా** సౌకర్యం. పంటలకు కనీస మద్దతు ధర.

*    గీతకార్మికులకు గొర్రెల, మేకల పెంపకందార్ల, ఇతర వృత్తి పనివారల ఆదాయాన్ని శాశ్వత ప్రాతిపదికన పెంచడానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటాము. గీత కార్మికులకు 10 లక్షల రూపాయల భీమా సౌకర్యం.

*    ప్రతి జిల్లాకు రెండు చొప్పున స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేసి జాతీయ స్థాయి, రాష్ట్ర స్థాయి ఉద్యోగ పోటీ పరీక్షలకు సమర్ధవంతమైన ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుంది.

*    ప్రతి మండలంలో అవసరమైనన్ని పశువైద్య శాలలను ఏర్పాటు చేస్తాం. వైద్యులు, కంపౌండర్, సిబ్బంది అందుబాటులో ఉండేటట్లు చూస్తాం.

*    వృత్తినైపుణ్య పరీక్ష స్థానంలో అర్హత కలిగిన మత్స్యకారులందరికీ నేరుగా ప్రాథమిక మత్స్య సహకార సంఘాలలో సభ్యత్వం కల్పించి, అవసరమైన మత్స్యకారులకు శిక్షణ ఇస్తాం.

*    మత్స్యకార సంఘాలకు మత్స ఫీడ్‌ను, ఋణాలను సబ్సిడీలపై అందిస్తాం. చేపల నిల్వలకు శీతల గిడ్డంగిలను ఏర్పాటు చేస్తాం.

*    సంచారజాతుల వారి, యం.బి.సి. వారి జీవన ప్రమాణాల మెరుగుకై వివిధ రకాల పథకాల రూపకల్పన చేసి అమలు చేస్తాం. అదే విధంగా వారు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా ఎదిగేందుకు తోడ్పాటునందిస్తాం.

NATIONALIST CONGRESS PARTY
STATE PRESIDENT TELANGANA
TELANGANA

10. <u>మైనారిటీల కోసం:</u>

* విద్యాపరంగా, సాంఘికంగా వెనుకబడిన మైనారిటీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పిస్తాం. ఆర్థికంగా వెనుకబడిన వారి ఆదాయ పెంపుకు ప్రణాళికలు అమలు చేస్తాం. విద్యార్థుల చదువులు, విదేశీ ఉన్నత విద్యకు అవసరమైన ఆర్థిక సహాయం అందిస్తాం. ప్రత్యేక గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి ప్రతీ మైనారిటీ విద్యార్థికీ నాణ్యమైన విద్యను అందిస్తాం. ఉర్దూ ల్చరల్ సెంటరు స్థాపిస్తాం. మైనారిటీలు సొంత పరిశ్రమలు స్థాపించుకోవడానికి ప్రోత్సాహకాలందిస్తాం.

* వక్ఫ్‌బోర్డు ఆస్తుల పరిరక్షణ, అన్యాక్రాంతమైన ఆస్తులను తిరిగి వక్ఫ్‌బోర్డుకు స్వాధీనపరుస్తాం. వక్ఫ్‌బోర్డు సమర్థవంతంగా పనిచేసుకోవడానికి అవసరమైన అధికారాలు ఇవ్వడం జరుగుతుంది.

11. <u>వయోవృద్ధుల కోసం:</u>

* వృద్ధులకు, అనారోగ్యంగా ఉన్నప్పుడు ఫోన్ చేసిన వెంటనే అందుబాటులో ఉండేటట్లు వైద్య సహాయకుల నియామకం. ఆదాయం లేని వృద్ధులకు నెలకు రూ.3 వేల పింఛన్ ఏర్పాటు చేస్తాం.

* వృద్ధాశ్రమాల ద్వారా అనాథ వృద్ధులకు వసతి కల్పిస్తాం. వృద్ధుల ఆస్తులను ఆక్రమించే వారిని, వృద్ధులను మోసగించేవారిని శిక్షించే నిఘా విభాగం ఏర్పాటు.

12. <u>దివ్యాంగుల కోసం:</u>

* దివ్యాంగ పిల్లలకు అవసరమైన స్కూళ్ళను, హాస్టళ్ళను, పరికరాలను ఏర్పాటు చేస్తాం. అవసరమైనంత మంది ప్రత్యేక శిక్షణ కల్గిన ఉపాధ్యాయులను నియమిస్తాం. దివ్యాంగులకు నెలకు రూ.3,000/- పెన్షన్ ఇస్తాం. ఉద్యోగాలలో 4% రిజర్వేషన్ కల్పిస్తాం.

* ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు, ప్రత్యేక పాఠశాలలు నెలకొల్పి వారి సంఖ్యకు తగ్గట్టుగా ప్రత్యేక శిక్షణ పొందిన ఉపాధ్యాయుల నియమకాలు చేపడతాం.

* దివ్యాంగులకు ఉచిత వైద్యాన్ని, కృత్రిమ అవయవాలను, వినికిడి పరికరాలను అందిస్తాం. దివ్యాంగులను పెళ్ళి చేసుకుంటే ఆ జంటకు రూ.3 లక్షల ఆర్థిక సహాయాన్ని మరియు ఇద్దరిలో ఒకరికి ఉద్యోగాన్ని కల్పిస్తాం.

* దివ్యాంగులకు వ్యాపారం, కుటీర పరిశ్రమలు స్వయం ఉపాధి ఏర్పాటు చేసుకోవడానికి అవసరమైన అప్పును, సబ్సిడీలను అందిస్తాం.

13. <u>కార్మికుల కోసం:</u>

* అసంఘటిత కార్మికుల ఉద్యోగ రక్షణ, తగిన జీతభత్యాల పెంపును అమలు చేస్తాం. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు సమాన పనికి సమాన వేతనం అమలు చేస్తాము.

* ప్రతి సంవత్సరము ఏప్రిల్ మరియు అక్టోబర్ నుండి పెంచిన కరువు భత్యంతో కూడిన జీతాలు, కనీసవేతన చట్టం 1948 ప్రకారం చెల్లించేలాగ కార్మిక శాఖ ద్వారా చర్యలు తీసుకొంటాము.

NATIONALIST CONGRESS PARTY STATE PRESIDENT TELANGANA

* కార్మికులకు ప్రమాదాల నుండి రక్షణ కల్పించడానికి అవసరమైన ఏర్పాట్లను చేయిస్తాం.

* కార్మికులకు ఆరోగ్యపరిరక్షణ, వైద్యాసహాయాన్ని అందిజేస్తాం. రిటైర్‌మెంట్ నాటికి ప్రతీ కార్మికునికి ప్రావిడెంట్ ఫండ్ గ్రాట్యూటి, ఎర్న్డ్ లీవ్ మొదలైన ఆర్థిక ప్రతిఫలం అందేటట్లు చూస్తాం.

* ఏ కార్మికుడిని అన్యాయంగా ఉద్యోగం నుండి తీసివేయకుండా రక్షణ కల్పిస్తాం

* ఆటో కార్మికులకు ప్రమాద ఆరోగ్యభీమా సౌకర్యం కల్పిస్తాం. తక్కువ వడ్డీలతో స్వంత ఆటో కొనుగోలుకు సబ్సిడీ సహాయాన్ని అందిస్తాం. ప్రయివేట్ డ్రైవర్స్‌కు లైసెన్స్డ్ వారికి భీమా సౌకర్యం రూ.5 లక్షలు కల్పిస్తాం.

* కర్మికుల కోసం ఇ.ఎస్.ఐ. ఆసుపత్రులను మెరుగు పరుస్తాం. అవసరమైనన్ని ఇ.ఎస్.ఐ. ఆసుపత్రులను ఏర్పాటు చేస్తాం.

* భవన నిర్మాణ కార్మికులకు జీవిత భీమా ఇతర సౌకర్యాలను కల్పిస్తాం. కార్మిక చట్టాలను తగు విధంగా మార్చి, కార్మికుల శ్రేయస్సుకు కృషి చేస్తాం.

14. ఓపెన్ కాస్ట్ మైనింగ్‌లను సింగరేణిపై క్రమక్రమంగా మూసివేసి సింగరేణిలో ఉద్యోగ అవకాశాలను మెరుగుపరుస్తాం.

* జాతిసంపదను సృష్టిస్తున్న సింగరేణి కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేస్తాం. వారి ప్రజాస్వామికమైన డిమాండ్లు చిత్రశుద్ధితో అమలు చేస్తాము.

* విదేశాలలో ఉద్యోగాల కోసం ఇతర పనుల నిమిత్తం వెళ్ళేవారిని దళారీలు మోసగించకుండా కఠినమైన పాలనా చర్యలను అమలు చేస్తాము.

15. <u>న్యాయవ్యవస్థ కోసం</u>:

* చట్టాలలో అవసరమైన మార్పులు చేసి కేసుల విచారణలో జాప్యం నివారించేందుకు కోర్టుల సంఖ్యను, దిగువ స్థాయి జడ్జీల సంఖ్యను పెంచుతాం. జడ్జీల మీద, సిబ్బంది మీద పనిభారాన్ని తగ్గిస్తాం. హైకోర్టు విభజన నేపథ్యంలో కోర్టులలో యుద్ధ ప్రాతిపదికన సిబ్బంది నియామకాలు జరుపుతాము. పేద వర్గాలకు, మహిళలకు, ఎస్సీ ఎస్టీలకు ఉచిత న్యాయసేవా సౌకర్యాలు గణనీయంగా పెంచేందుకు చర్యలు తీసుకుంటాము.

16. <u>గ్రామీణ మరియు పట్టణాభివృద్ధి</u>:

* స్థానిక సంస్థల అధికారాలను ప్రజా ప్రతినిధుల అధికారాలను కాపాడుతాం

* ప్రభుత్వ ఖాళీ స్థలంలో నివాసగృహము ఏర్పాటు చేసికొన్నవారి గృహాలను (100 చ.గ. లోపు) హక్కులు కల్పిస్తూ చర్యలు తీసుకొంటాము.

* 73వ రాజ్యాంగ సవరణను అక్షరాలా అమలు చేస్తాం.

* స్థానిక పరిపాలన బాధ్యత ఎన్నికైన స్థానిక సంస్థలు మాత్రమే నిర్వహించే వ్యవస్థని నెలకొల్పుతాము.

* స్థానిక సంస్థలకు వచ్చే పన్నులలో **90%** శాతాన్ని స్థానికంగా మాత్రమే ఖర్చు చేయిస్తాము.

NATIONALIST CONGRESS PARTY
STATE PRESIDENT
TELANGANA

* నవరించిన పంచాయతిరాజ్ చట్టము పూర్తి స్థాయిలో అమలుకు చర్యలు తీసుకుంటాము.

* పట్టణప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు 74వ రాజ్యాంగ సవరణ ద్వారా లభించిన విధులు, అధికారాలను సంపూర్ణంగా అమలు చేస్తాం. పట్టణాభివృద్ధి కొరకు సుపరిపాలన, పారదర్శకతను అన్ని కార్యాలయాలలో, కార్యకలాపాలలో అమలయ్యేలా చూస్తాం.

* 73, 74వ రాజ్యాంగ సవరణల ద్వారా లభించిన రిజర్వేషన్లలో నకిలీ సర్టిఫికేట్లతో పదవులను అనుభవించిన వారిపై చట్టపరంగా వేటు వేస్తాము.

* హైదరాబాద్ - వరంగల్ మొదలైన నగరాలను కాలుష్యరహిత నగరాలుగా మార్చే ప్రణాళికలు అమలు చేస్తాం. పట్టణాలలోని నదులను, చెరువులను పరిరక్షిస్తాం. ఖాళీ స్థలాలలోను, రోడ్లకు రెండువైపులా చెట్లు నాటే కార్యక్రమాన్ని చేపడుతాం.

17. పరిశ్రమలు:

* కుటీర పరిశ్రమలను, లఘు పరిశ్రమలను ప్రాధాన్యత రంగాలుగా గుర్తించి ఉపాధి కల్పనకు పెద్దపీట వేస్తాము.

* వ్యవసాయ ఆధారిత పరిశ్రమలకు తగు ప్రోత్సాహకాన్ని అందిస్తాం.

* పరిశ్రమలు తెలంగాణా రాష్ట్రము నుండి తరలిపోకుండా, మూత పడకుండా చూడటానికి ప్రత్యేక టాస్క్‌ఫోర్సు ఏర్పాటు చేస్తాము.

* పరిశ్రమల స్థాపనకు అవసరమయ్యే అనుమతుల మంజూరులో అవినీతిని నిర్మూలిస్తాము.

* యువతకు ప్రత్యేక శిక్షణని ఇప్పించి వారి స్వయం ఉపాధికి తోడ్పడుతూ లఘు, కుటీర పరిశ్రమలు స్థాపించుకునేందుకు ప్రభుత్వ తోడ్పాటుకు చర్యలు.

18. అధికార భాషగా తెలుగు:

తెలంగాణ సాంస్కృతిని, భాషను కాపాడుతూ అభివృద్ధి చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటాం.

* అధికార భాషయైన తెలుగును అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో, కోర్టులలో పూర్తి స్థాయి అమలుకు గట్టి చర్యలు తీసుకుంటాం.

19. తెలంగాణ సాంస్కృతి:

* వివిధ కళారూపాలను, జానపద కళారూపాలను తెలంగాణ సంస్కృతిని, సంప్రదాయాలను కాపాడేందుకు కచ్చితమైన చర్యలు తీసుకొంటాము.

20. సెక్యులరిజం:

* హిందూ దేవాలయాలు, చర్చిలు, మసీదులు మరియు దర్గాల నిర్వహణలో ప్రభుత్వం జోక్యాన్ని నివారించడం జరుగుతుంది. ఈ సంస్థల ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా తగు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటాం.

* అర్చకుల, బిషప్‌ల, మౌల్వీల ఇతర ఉద్యోగులకు జీతభత్యాలు సక్రమంగా చెల్లించేటట్లు చర్యలు గైకొంటాం.

NATIONALIST CONGRESS PARTY STATE PRESIDENT TELANGANA

21. విద్యుచ్ఛక్తి:

* విద్యుదుత్పత్తిని వాతావరణ అనుకూల కాలుష్యం పెరగని పద్ధతుల ద్వారా సాధిస్తాము.
* ప్రతిచోట సోలార్ విద్యుత్తును ఏర్పాటు చేసి వాతావరణ కాలుష్యం లేకుండా చూస్తాం.
* విద్యుత్తును ఇతర రాష్ట్రాల నుండి కొనుగోలు చేసే పద్ధతికి స్వస్తి పలుకుతాము.

22. ప్రజా స్వామిక హక్కులకు రక్షణ:

* ప్రజాస్వామికమైన వాక్స్వాతంత్రానికి పత్రికా స్వేచ్ఛకు పూర్తి రక్షణ కల్పిస్తాం.
* రాజకీయ కక్షలతో అధికార యంత్రాంగాన్ని దుర్వినియోగ పరిచే దుర్వవస్థను అంతం చేస్తాము.
* అక్రమ నిర్బంధాలు, పోలీసుల వేధింపులు పేని పాలనను అందిస్తాము.
* తెలంగాణ అమరవీరుల మరియు ఉద్యమంలో నష్టాలకు గురైన కుటుంబాలకు న్యాయం చేసేలా చట్టం రూపొందిస్తాము.

23. చట్టబద్ధ పాలన:

* చట్టబద్ధ పాలన అన్ని ప్రభుత్వ కార్యకలాపాలలోను కచ్చితంగా అమలుకై చర్యలు తీసుకుంటాం.
* పాలనలో పారదర్శకత, జవాబుదారీ తనం లేకుండా పనిచేసే అధికారులపై కఠినమైన క్రమశిక్షణ చర్యలు తీసుకోబడతాయి.
* సమాచార హక్కు సహేతుకమైవ వినియోగానికి పౌరులకు తగు శిక్షణ ఇప్పిస్తాము.
* అవినీతి నిరోధక శాఖ పనితీరు సమర్ధవంతంగా ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.
* రాజ్యాంగం నిర్దేశించిన సామాజిక, ఆర్థిక మరియు రాజకీయ న్యాయం అన్ని వేళల్లోనూ తెలంగాణ సమాజం కల్గిగి ఉండేలా శాయశక్తులా కృషి చేస్తామని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ శాఖ హామీ ఇస్తుంది.

జై తెలంగాణ!

జై హింద్!!

ఇట్లు

Raveendar

సామల రవీందర్

రాష్ట్ర అధ్యక్షుడు

నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ

తెలంగాణ రాష్ట్రం, హైద్రాబాద్.

హైద్రాబాద్,

తేది. 08.11.2018.

SAMALA RAVENDAR
STATE PRESIDENT
NATIONALIST CONGRESS PARTY
TELANGANA STATE